
# పోటీ

- పోలంకి సత్య



**'ఆంధ్రవాణి' వారపత్రిక కథల పోటీ నిర్వహిస్తున్నామని ప్రకటించింది. సాధారణంగా కథల పోటీకి రచయితలూ, రచయిత్రులూ తమకు వచ్చిన కథలు రాసి పంపవచ్చును. కానీ ఆంధ్రవాణి వారపత్రిక అసంపూర్ణమైన కథను ప్రచురించి, రచయితలనూ, రచయిత్రులనూ కథ పూర్తిచేసి పంపమని కోరింది. ఉత్తమమైన మూడు ముగింపులకి అయిదేసి వేల రూపాయలు బహుమతులు ప్రకటించింది.**

ప్రకటన చూసిన వెంటనే భాస్కర్ కథ చదవడం ప్రారంభించాడు. అతని పక్కనే కూర్చుని అతని భార్య సంధ్యకూడా చదవసాగింది ...

● ● ●

ఆఫీసులో ఫైల్సు ముందేసుకుని కూచున్నాడు కృష్ణమూర్తి. ఫైల్సు చూస్తున్నాడన్నమాటే కానీ అతని మనసు ఇంట్లోనే ఉంది. ఆరోజు వాళ్లావిడ రాధ పుట్టినరోజు. సెలవు పెట్టి షాపింగ్‌కి తీసుకెళ్లి చీర కొనిపెట్టా లనుకున్నాడు. సాయంత్రం సినిమాకూ, హోటల్‌కీ తీసుకెళ్లా లనుకున్నాడు. అతని పెళ్లయ్యాక వచ్చిన మొదటి పుట్టినరోజు. తనకోసం తన వాళ్లందరినీ వదులుకుని వచ్చింది. అటువంటి భార్యను సంతోషపెట్టడం తన ధర్మం. కానీ ఏం చెయ్యగలడు? ఆఫీసులో మర్నాటినుంచీ ఆడిట్ ఉంది. సెలవివ్వడం కుదరదనేశాడు ఆఫీసరు. ఆయనకేం తెలుస్తుంది తన బాధ? మనసంతా ఇంట్లో ఉంటే పని ఎలా చెయ్యగలడు?

ఆఫీసు గడియారం అయిదు చూపిస్తోంది. తన గడియారంవైపు చూసుకున్నాడు కృష్ణమూర్తి. అయిదుగంటల అయిదు నిముషాలు చూపిస్తోంది. సెలవు ఇవ్వకపోతే పోయాడు, తనను టైంకి ఇంటికి వెళ్లకుండా ఆపలేడు కదా!

కృష్ణమూర్తి లేచి ఆఫీసరు రూములోకి వెళ్లాడు. "సార్!" అని పిలిచాడు.

ఫైల్ చూసుకుంటున్న ధీరజ్ పలకలేదు.

'వెధవ టెక్కు! తనొక్కడే పనిచేస్తున్నాడా?' అనుకుంటూ మళ్లీ, "సార్!" అన్నాడు కృష్ణమూర్తి.

ధీరజ్ తల ఎత్తి చూశాడు.

"వెడతాను, సార్!"

"పనంతా అయిపోయిందా?"

"ఇంక ఏ.బి.సి. ఫైల్ ఒక్కటే ఉంది, సార్! అది రేపు ఉదయం తొందరగా వచ్చి చూస్తాను, సార్!"

"రేపు ఉదయమంటే ఎలా? రేపే ఆడిట్‌కదా!"

"రేపు తొమ్మిదిన్నరకే వచ్చి చేస్తాను. ఆడిట్ వాళ్లు పదిన్నరకి వస్తారు కదా!"

"మీరొక్కరే కాదు కదా చేసేది! మీ తర్వాత నేను చూడాలి, సంతకం పెట్టాలి!"

కృష్ణమూర్తి కారణం చెప్తే ఆఫీసరు కరుణించి వదిలేస్తాడనుకుని, "ఈరోజు మా వైఫ్ బర్త్ డే, సార్! మా మారేజి అయ్యాక ఇదే మొదటి బర్త్ డే సార్!" అన్నాడు.

ధీరజ్ సన్నగా నవ్వి, "ఈవేళ మా ఆవిడ పుట్టినరోజు కూడా. మా పెళ్లీ ఈ ఏడాదే అయింది!" అన్నాడు. ఇక మాట్లాడవలసిందేం లేదన్నట్లుగా ఉందతని చూపు.

కృష్ణమూర్తి నిస్సహాయంగా వచ్చి తన సీట్లో కూచున్నాడు. ఏమీ చెయ్యలేని అసమర్థతకు అతని మనసు మండిపోతోంది. తన భార్య పుట్టినరోజు కూడానట! ఆయనకేం, కారులో ఇంటికి వెళ్లిపోతాడు. తనలా బస్సులో వేళ్లాడుతూ గంటసేపటికి కానీ ఇల్లు చేరుకోని పరిస్థితి ఆయనకేం తెలుస్తుంది?

కృష్ణమూర్తి నెమ్మదిగా కోపాన్ని కంట్రోల్‌లోకి తెచ్చుకుని పని పూర్తిచేశాడు. కోపంతో పనిచేస్తే తప్పులు వస్తాయనీ, పని ఇంకా ఆలస్యమవుతుందని అతనికి తెలుసు.

కృష్ణమూర్తి పని పూర్తయ్యేసరికి రాత్రి ఏడయింది. ధీరజ్ అతనిచ్చిన ఫైల్ బ్రీఫ్‌కేసులో పెట్టుకుని, "రాత్రి ఇంట్లో పూర్తి చేస్తాను!" అన్నాడు.

ఇద్దరూ ఆఫీసు బయటకు వచ్చాక ధీరజ్ కారులో కూర్చుని, "రేపు తొందరగా వచ్చేయండి, ఆడిట్‌వాళ్లకన్నా మనం ముందు రావాలి!" అన్నాడు.

కృష్ణమూర్తి తల ఊపాడు.

కారు దూసుకు వెళ్లిపోయింది. 'కనీసం తనకి లిఫ్ట్ ఇవ్వచ్చు కదా!' అనుకుంటూ అతను బస్టాపువైపు నడిచాడు.

● ● ●

అసంపూర్ణమైన కథ చదివిన సంధ్య భర్తతో - "ట్రాజెడీ చేసెయ్యండి! ట్రాజెడీ కథలకే ప్రైజులొస్తాయి!" అంది.

"ట్రాజెడీ ఎలా చెయ్యడం?" అన్నాడు భాస్కర్.

"కృష్ణమూర్తిని ఆక్సిడెంటులో చంపేస్తే సరి! అతను రోడ్డు దాటుతూ కారుకింద పడి చచ్చిపోతాడు. ఆ కారు ధీరజ్‌దే అయితే బాగుంటుంది. ధీరజ్ 'అయ్యో! ఈరోజు ముందు వెళ్లనివ్వలేదే' అని బాధపడటంతో కథ ముగుస్తుంది. మంచి సెంటిమెంట్! తప్పకుండా ప్రైజు వస్తుంది!"

భర్త ముఖంలో ఆమె కోరుకున్న ఆనందం కనిపించలేదు. ఇంకో ఐడియా చెప్దామా అనుకుందికానీ, విరమించుకుంది. భర్త పెద్ద పేరుమోసిన రచయిత. ఆయనకు తను చెప్పేదేమిటి?

రాత్రి పన్నెండు గంటలదాకా ఆలోచించిన భాస్కర్ కథ పూర్తి చేయడం మొదలెట్టాడు ...

● ● ●

బస్టాపువైపు నడుస్తున్న కృష్ణమూర్తికి బట్టల షాపు కనిపించింది. లోపలకు వెళ్లి చీరలు చూపించమన్నాడు. షాపులో సేల్స్‌బాయ్ "ఏ రేటులో కావాలి, సార్?" అన్నాడు. కృష్ణమూర్తి పర్సు చూసుకున్నాడు - మూడువందలదాకా ఉన్నట్లున్నాయి. కొంచెం పళ్లూ, స్వీట్లూ, పువ్వులూ కూడా కొంటే బాగుంటుందేమో!

"రెండు వందలలో చూపించు!"

సేల్స్‌బాయ్ ముఖంలో నిరాదరణ కనిపించినట్లనిపించింది కృష్ణమూర్తికి. తనది ఊహే కావచ్చేమోలే అని సరిపెట్టుకున్నా డతను.

సేల్స్‌బాయ్ చీరలు తీసి టేబుల్‌మీద పడేశాడు. కృష్ణమూర్తి పరీక్షగా చూశాడు. అతని కంటికి ఏవీ అందంగా కనిపించలేదు. చీర కొనడం అదే ప్రథమం. రెండు వందలలో మంచి చీరలు రావా, లేక ఈ చీరలు బావున్నాయా? రేపెప్పుడైనా రాధని తీసుకొచ్చి కొంటే సరి! లేదా, ఇంకో షాపులో చూస్తే సరి! అక్కడ మంచి చీరలు ఉండవచ్చు.

ఆలోచిస్తూ బయటకు వచ్చిన కృష్ణమూర్తికి తమ కాలనీకి వెళ్లే బస్సు ఎదురుగా కనిపించింది. ట్రాఫిక్ జామ్ అయినట్లుంది. బస్సు కదలకుండా ఉంది. ఈ బస్సు దాటిపోతే గంటదాకా బస్సు లేదు. కృష్ణమూర్తి హడావుడిగా బస్సు ఎక్కేశాడు.

● ● ●

ధీరజ్ కారు నగరంలోని పెద్ద బట్టలషాపు వైపు వెళ్లింది. అతన్ని గుర్తుపట్టిన గేట్‌కీపర్ శాల్యూట్ చేశాడు. ధీరజ్ కారు దిగి లోపలకు వెళ్లాడు. డ్రైవరు కారుని పార్కింగ్ ఏరియాకి తీసుకెళ్లాడు.

ధీరజ్ పదిహేను వందల రూపాయల చీర ఒకటీ, రెండువేల రూపాయల చీర ఒకటీ పాక్ చేయించాడు. పక్కనే ఉన్న బేకరీలో కేక్ కొని కేక్‌మీద 'హేపీ బర్త్ డే టు నీరజ' అని రాయించాడు. ఫ్లోరిస్టు దగ్గర పెద్ద బొకే తీసుకున్నాడు. గులాబీ పూలతో అందంగా ఉన్న బొకేలో తన పేరున్న కార్డు పెట్టించాడు.

అతను ఇల్లు చేరుకునేసరికి తొమ్మిదయింది. నీరజ తనకోసం గేటుదగ్గర ఎదురు చూస్తూంటుందనుకున్న అతనికి నిరాశ కలిగింది. కారు దిగి లోపలకు వెళ్లాడు. డ్రైవరు చీరల పాకెట్లూ, కేకూ, బొకే లోపలకు తెచ్చిపెట్టాడు.

డ్రాయింగ్ రూం కోలాహలంగా ఉంది. నీరజ



## సల్మాన్‌కు సోమీ 'గుడ్ బై!'

**1998** కెరీర్‌పరంగానూ, వ్యక్తిగతంగానూ గుర్తుంచుకోదగ్గ సంవత్సరం సల్మాన్‌ఖాన్‌కు. 'ప్యార్ కియా తో డర్నా క్యా, జబ్ ప్యార్ కిసీ సే హోతా హై, బంధన్, కుఛ్ కుఛ్ హోతా హై' చిత్రాలు బాక్సాఫీస్ హిట్లయ్యాయి. పరిశ్రమలో సల్మాన్ పేరు టాప్‌కు చేరినా, పేపర్లలో మాత్రం జోధ్‌పూర్‌లో సల్మాన్ వేటవార్తలే ప్రముఖంగా ప్రచురితమై, అతన్ని అపకీర్తి పాలుచేశాయి. మళ్లీ ఈ ఏడాది మరో కొత్త సంచలనవార్తతో సల్మాన్ అందరి నోళ్లలోనూ నానబోతున్నాడు.

అదేమీ అంత సంతోషకరమైన వార్త కాదు. సల్మాన్‌కు చిరకాలంగా గర్ల్ ఫ్రెండ్‌గా వున్న సోమీ అలీ, సల్మాన్‌కూ, ముంబయికీ 'గుడ్ బై' కొట్టేసి యు.కె.కెళ్లిపోతోందిట! ఎంతో కాలంగా 'నిక్కా' కోసం ఎదురుచూసిచూసి విసుగెత్తిన సోమీ పాపం, అక్కడ తన కొత్తజీవితాన్ని మొదలు పెట్టాలనుకుంటోందేమో మరి! ఏదో కారణం చెప్పి నిక్కాను వాయిదా మీద వాయిదా వేసుకుంటూ వస్తున్న సల్మాన్‌కు ఇది గొప్ప షాకింగ్ న్యూసే! అతని తమ్ముళ్లు అర్బాజ్, సొహెయిల్ ఖాన్లుకూడా తమ ప్రియురాళ్లను పెళ్లి చేసేసుకున్నారు. సోమీ ఎంత తొందరపెట్టినా సల్మాన్ తాపీగానే వున్నాడు. దాంతో ఏదో అనుమానించిన సోమీ లండన్ వెళ్లిపోవటానికే నిశ్చయించుకుందిట! మరి ఇంకే అందగత్తె సల్మాన్ జీవితంలోకి వస్తుందో చూడాలి!

ఎం.ఎ.

ఫోటో: జగ్దీశ్ ఔరంగాబాద్కర్

పార్టీ ఇస్తున్నట్లుంది. తనతో చెప్పలేదే! హడావుడిలో మరిచిపోయిందా?

నీరజ భర్తను చూసి, అతని దగ్గరగా వచ్చి, "హాయ్, ధీరజ్! ఇంత ఆలస్యంగానా రావడం? నా బర్త్ డేనాడు కూడా షికార్లు తప్పవా?" అంది.

"హాపీ బర్త్ డే!" అంటూ గిఫ్టు అందించాడు ధీరజ్.

"థాంక్యూ!" అంటూ ఆమె మిగిలిన బహుమతులమధ్య వాటిని పెట్టేసి, గెస్టు వైపు వెడుతూ, "శంకరమ్మా! అయ్యగారికి కేకూ అవీ పెట్టి ఇయ్యి!" అంది.

ధీరజ్ తన గదిలోకి వెళ్ళిపోయి బ్రీఫ్‌కేస్ తీసి ఫైల్సు ముందేసుకుని కూర్చున్నాడు.

• • •

కృష్ణమూర్తి తన కాలనీలో బస్సు దిగేసరికి ఎదురుగుండా స్వీటుషాపు మూసేసి ఉంది. అతని ప్రాణం ఉసూరుమంది. బస్టాపులో పూలు అమ్మే అమ్మాయి మాత్రం ఉంది. రెండు మూరల పువ్వులు కొని, రెండు మీఠాపాన్‌లు కట్టించుకుని ఇంటికి చేరుకున్నా డతను.

గుమ్మంలోనే రాధ ఎదురయిం దతనికి.

"హమ్మయ్య! వచ్చేశారా! కంగారుపడుతున్నాను."

"సారీ, రాధా! ఆఫీసులో ఆడిట్. తొందరగా రాలేకపోయాను. నీకు ఏ బహుమతీ కొనలేకపోయాను!"

"చేతిలో ఏమిటీ? అరె ...! మల్లెపూలూ! చాలా బావున్నాయి!" అంటూ పూలు తలలోపెట్టుకుని, అతని భుజంమీద తల పెట్టుకుని "మీ ప్రేమ ఉంటే చాలు! నాకింకేం అక్కరలేదు!" అందామె.

కృష్ణమూర్తి కళ్లు ఆనందంతో చెమర్చాయి.

• • •

ధీరజ్ ఫైల్సు పూర్తయ్యేసరికి నీరజ లోపలకు వచ్చింది. ధీరజ్ తల ఎత్తి చూశాడు.

"నన్ను అవమానం చెయ్యడానికి ఇంకో మార్గం లేదా?"

ధీరజ్‌కి తల తిరిగినట్లయింది.

"పెళ్లయ్యాక మొదటి బర్త్ డేకి ఇచ్చే గిఫ్ట్ ఇదా? ఏ డైమండ్ ఇయర్ స్టడ్స్ కానీ, రూబీ నెక్లెస్ కానీ తెస్తారనుకున్నాను. అందరికీ గర్వంగా చూపించాలనుకున్నాను. ముష్టి పట్టుచీరలా తెచ్చేది?

ధీరజ్‌కి గుండె పట్టేసినట్లనిపించింది. నోరు తెరిచి అడిగిన కృష్ణమూర్తిని ఇంటికి పంపనందుకు తన కీ శాస్తి కావాల్సిందే అనుకున్నా డతను.

• • •

కథ చదివిన సంధ్య మురిసిపోయింది. "మీరు చాలా బాగా రాస్తారండీ! డబ్బున్న ఇళ్లల్లో ప్రేమ ఉండదు. బీదవాళ్ల ఇళ్లల్లో ప్రేమకు ఇచ్చిన విలువ డబ్బుకి ఇవ్వరు! చాలా బాగా రాశారు కథని. మీకు ప్రైజ్ గారంటీ!"

భాస్కర్ గర్వంగా కాలరు ఎగరేశాడు.

• • •

'ఆంధ్రవాణి' పత్రికలో పోటీ వివరాలూ, అసంపూర్ణ కథా చదివిన ఛాయ, "ఏమండీ! కథల పోటీకి మీరూ రాయకూడదూ!" అంది భర్త భానుమూర్తితో.

"నేనా? నేను రచయితను కానే!"

"కాకపోవడమేమిటి? కాలేజీ మాగజైన్‌కి రాసేవాణ్ణన్నారుగా!"

"కాలేజీ మాగజైనూ, కథల పోటీ ఒకటేనా?"

"ప్రయత్నించండి! నష్టం లేదుగా! ప్రైజు వస్తే పేరూ, అయిదువేల రూపాయలూ! ప్రైజు రాలేదనుకోండి, ఏదో టీవీలో చెత్త చూస్తూ కూచునే బదులు ప్రయత్నించామనుకుందాం!"

సరే అన్నాడు భానుమూర్తి. తెల్లకాగితాలు తెచ్చి భర్త ఎదురుగా పెట్టింది ఛాయ.

• • •

బస్‌స్టాపు వైపు నడుస్తున్న కృష్ణమూర్తికి బట్టల షాపు కనిపించింది. లోపలకు వెళ్లి చీరలు చూపించమన్నాడు. షాపులో సేల్స్‌బాయ్ "ఏ రేటులో కావాలి, సార్!" అన్నాడు. కృష్ణమూర్తి పర్సు చూసుకున్నాడు. మూడువందల దాకా ఉన్నట్లున్నాయి. ఇంకా వారం రోజులకి కానీ జీతాలు రావు. కానీ పెళ్లయ్యాక మొదటి పుట్టినరోజు. చీర కొనకపోతే ఎలా? అంతగా అవసరమైతే అప్పు చెయ్యొచ్చులే!

"రెండు వందలలో చూపించు!"

సేల్స్‌బాయ్ చూపించిన చీరలన్నీ పరీక్షగా చూసి "ఈ గులాబి రంగు చీర పాక్ చెయ్!" అన్నాడు. నల్లంచు గులాబిరంగు చీర రాధకు నప్పుతుంది అనుకుంటూ బిల్లు ఇచ్చాడు. చీర తీసుకుని బయటకు వచ్చి అరకిలో స్వీట్లు, అరడజను ఆపిల్సూ కొనేసరికి, అతను ఎక్కాల్సిన బస్సు వెళ్లిపోయింది.

రెండు బస్సులు మారి వెళ్లాలనుకుంటూ బస్టాపులో నిలుచున్నా డతను.


• • •

ధీరజ్ "కారు తొందరగా పోనియ్!" అంటూ కారులోనుంచి బయటకు చూస్తూ కూర్చున్నాడు. అతనిలో ఆలోచనలు సాగిపోతున్నాయి. వివాహం తర్వాత మొదటి పుట్టినరోజు. నీరజ బాగా

## మమత బ్రాండ్ మసాలా మళ్లీ మొదలు!

ఓ ఏడాదిన్నరపాటు ముంబయిలో ప్రశాంతంగా రోజులు గడిచిపోయాయి. 'చైనా గేట్' చిత్రం విడుదలైందిదో లేదో, వదంతులూ మళ్లీ మొదలయ్యాయి. మమతాకులకర్ణి, దర్శకుడు రాజ్‌కుమార్ సంతోషి తనను ముద్దు పెట్టుకోవాలనుందన్నాడని కొత్త వదంతి పుట్టించింది. (అంతేనా? మరింకేం లేదా?)

అసలీ నటి ఎక్కడుంటే అక్కడల్లా సంచలనాలే! గొడవలే! ఆ ముద్దులూ వాటికీ ఒప్పుకోకపోయినా, చిత్రం షూటింగు సందర్భంగా మమతతో చాలా సరదాగా వున్నాట్ట సంతోషి. ఆమెకూడా అతనితో చాలా చనువుగానే వుందిట మరి! అంతేకాదు, జుహూలోని ఓ పంచతారల హోటల్ యూనియన్ నాయకుడొకడు చెప్పిందాని ప్రకారం, మమత తన 'శ్రేయోభిలాషుల' కోసం గదులు బుక్ చేయించిందిట! బాలీవుడ్‌లో కెరీర్‌పరంగా అభద్రతాభావం లేకున్నప్పటికీ, 'ఘాతక్' చిత్రం తరువాత మమత చిత్రాలేవీ ఒప్పుకోలేదు. ఇటీవలే గోవింద చుట్టం వినయ్‌కుమార్‌తో ఓ కొత్తచిత్రంలో నటించే అవకాశం వచ్చిందిట. నలభై లక్షలు ఇవ్వాలని అడిగి, చివరికి దిగొచ్చి, ముప్ఫయ్ లక్షలకు ఒప్పుకుందిట. చిత్ర నిర్మాత అందులో సగం-అంటే పదిహేను లక్షలు-రాణీముఖర్జీకిస్తే చిత్రం బ్రహ్మాండంగా రావటమే కాక హిట్టూ అవుతుందన్నాట్ట. మరి మమత ఇది విని ఏమంటుందో?



ఎం.ఎ.

డబ్బున్నవాళ్ల అమ్మాయి. గ్రాండ్‌గా బర్త్‌డే పార్టీ చేసుకోవడం అలవాటని చెప్పింది. తను టైముకి ఇంటికైనా వెళ్లలేకపోతున్నాడు.

కారు ట్రాఫిక్ జామ్‌లో ఆగింది. ధీరజ్‌కి ఫ్లోరిస్ట్ అన్న బోర్డు కనిపించింది. కారుని పక్కగా ఆపమని దిగి వెళ్లి, బొకే షాపుకి వెళ్లాడు. రాత్రి అయిపోవడం మూలాన కాబోలు బొకేలుకూడా లేవు. ఒక సింగిల్ రోజ్ బొకే పన్నెండు రూపాయలదే రెడీగా ఉంది. ఇంకొకటి పెద్దది తయారయ్యేదాకా ఆగడం అతనికి ఇష్టం లేదు. సింగిల్ రోజ్‌దే తీసుకుని కారు ఎక్కేశాడు.

గేటు దగ్గరే ఎదురైంది నీరజ.

"హేపీ బర్త్ డే!" అంటూ బొకే అందించాడతను.

"ఓ ... లవ్లీ! ఎల్లో రోజ్ నాకిష్టమని మీకెలా తెలుసు?" అంటూ ఆమె లోపలకు నడిచింది.

"నీరజా! సారీ, లేటయింది! పద, హోటల్‌కి వెడదాం. నీకు నచ్చిన ఐటమ్స్ అన్నీ తిందువుగాని! డ్రైవర్ని అందుకే ఉండమన్నాను."

"అలిసిపోయి వచ్చిన మిమ్మల్ని రెస్ట్ తీసుకోకుండా మళ్లీ బయటకు తీసుకెళ్లమంటానా? నాకు ఈ రోజ్ చాలు! పాపం, డ్రైవరు మాత్రం మనిషి కాదా? అతనికి మాత్రం ఇంటికి వెళ్లాలని ఉండదా! అతన్ని పంపించి రండి! చిన్న కేక్ బేక్ చేశాను. ఇద్దరం కట్‌చేసుకుని తిందాం."

ధీరజ్ డ్రైవరు బయట ఉన్నాడన్న విషయం కూడా మరిచిపోయి నీరజను దగ్గరకు తీసుకున్నాడు.

● ● ●

కృష్ణమూర్తి బస్సు దిగి ఇంటికెళ్లి తలుపు కొట్టాడు. రాధ తలుపు తీసి "ఇప్పుడా ఇంటికి రావడం? ఈ రోజు నా పుట్టిన రోజని జ్ఞాపకం ఉందా?" అంది.

"ఆఫీసులో ఆడిట్ మూలాన ఆలస్యమైంది! ఇదిగో చీర!"

రాధ పాకెట్ విప్పి, ముందుగా చీర ఖరీదు చూసింది. "వంద రూపాయలలో దొరకలేదా?" వెక్కిరింపుగా అంది.

"రాధా!"

"నలుపు రంగు ప్రెజెంట్ చేయకూడదని తెలియదా? బిల్లు ఇలా పడెయ్యండి! రేపు మార్చి ఇంకోటి తెచ్చుకుంటాను."

కృష్ణమూర్తికి చేతిలోని స్వీట్‌పాకెట్ కాకరకాయా కూరలా కనిపించింది.

● ● ●

భర్త రాసిన కథ చదివిన ఛాయ "చాలా బాగుందండీ!" అంది.

"నీరజ పాత్రకి నువ్వే ఇన్‌స్పిరేషన్!" అన్నాడు భానుమూర్తి.

● ● ●

మర్నాడు సంధ్య ఇంట్లో కిట్టీ పార్టీ.

"కిట్టీ డబ్బుతో ఏం కొనుక్కుంటారు?" అని అడిగారంతా.

"వెయ్యి రూపాయలకి ఏమొస్తుంది? మావారు ఆంధ్రవాణి కథల పోటీకి కథ రాశారు. ఆ ప్రైజు అయిదు వేలు వచ్చాక మొత్తం డబ్బుతో కొనుక్కుంటా!" అంది సంధ్య.

"మీ వారికి ప్రైజు గారంటీ! ఆయన బాగా రాస్తారు!" అందొకావిడ.

"ఇంతకీ కథ ఏమిటి?" అంది ఇంకొకావిడ.

సంధ్య కథ చెప్పింది.

"ధైర్యంగా కథ చెప్పేస్తున్నారే! నేను కాపీ కొట్టేస్తే ..." అంది మరొకావిడ.

సంధ్య గర్వంగా నవ్వింది. "కథ ఒక్కటే చూస్తారా....కథనం, శైలి, శిల్పం ఇంకా ఎన్నో చూస్తారు. మా వారిలా రాయగలగాలిగా!"

ఛాయ, "ఈసారి మావారూ రాశారు!" అంటూ కథ చెప్పింది.

"అబ్బే! ఇలాంటి కథకి ప్రైజు రాదు!" అంటూ మూతివిరిచింది సంధ్య.

ఛాయకి పౌరుషం వచ్చింది - "ఏం, ఎందుకని?"

"ఎక్కడైనా డబ్బున్న ఇళ్లల్లో ప్రేమలుంటాయా? కథంటే సహజంగా ఉండాలి. డబ్బున్నవాళ్లెప్పుడూ డబ్బుకే పడిచస్తారు. పేదవాళ్లకే ప్రేమానురాగాల విలువ తెలుస్తుంది. చేతిలో పెన్ను ఉందని రాసెయ్యడమేనా? డబ్బూ, ప్రేమా ఒకచోట ఉండవు!"


అందరూ పెద్ద రచయిత భార్య అయిన సంధ్యకేసి ఆరాధనాపూర్వకంగా చూస్తున్నారు. ఛాయకి ఉడుకుమోత్తనం వచ్చింది. తను మాట్లాడకుండా ఉండాల్సిందనుకుంది. డబ్బున్న వాళ్లకి ప్రేమ విలువ తెలియదు. డబ్బు లేని ఇళ్లల్లోనే ప్రేమ ఉంటుంది. మరి తమలాంటి మధ్యతరగతి ఇళ్లల్లో ఏముంటుంది? ప్రేమ ఉంటుందా? డబ్బు ఉంటుందా? లేక రెండూ ఉంటాయా, లేక రెండూ ఉండవా?

తన ప్రశ్నను మనసులోనూ, కన్నీళ్లని కళ్లల్లోనూ ఆపేసింది ఛాయ.

✶ ✶ ✶

రెండు నెలలు గడిచాయి. 'ఆంధ్రవాణి' కథల పోటీ ఫలితాలను ప్రకటించింది.

ఫలితాలను చూసిన సంధ్యకీ, ఛాయకీ కళ్లు తిరిగాయి. ■



## గాయకుణ్నయి వుండేవాణ్ని!

అసలు పేరు: గోవింద్ అనిల్ అహూజా.
ముద్దు పేరు: చీచీ.
ఉదయం చేసేవి: గంటన్నర ప్రార్థనలు, గంట వ్యాయామం.
ఇష్టమైనవి-తిండి: పప్పు-అన్నం, బెండకాయ వేపుడు, ఉల్లిపాయ పకోడీలు (నూనె పదార్థాలు ఇష్టమైనా లావెక్కుతానని తిననివ్వరే!)
బట్టలు: లుంగీ-కుర్తా.
నటీనటులు: అమితాబ్‌బచ్చన్, శ్రీదేవి, ధర్మేంద్ర, జిమ్‌కెర్రీ.
సంగీతం: మన శాస్త్రీయసంగీతం. పాప్. (మా తల్లి నిర్మలాదేవి గారి దగ్గర శాస్త్రీయసంగీతం నేర్చుకున్నా తెలుసా?)
హాబీలు: సంగీతశ్రవణం, బి.బి.సి. వార్తలు, పిల్లలతో ఆడుకోవటం.
నటుడు కాకపోయుంటే?: గాయకుణ్నయేవాణ్ని!
స్వభావం: నిరాడంబరంగా, ముక్కుకు సూటిగా ఉండటం.
నచ్చనివి: రెండు రకాలుగా ప్రవర్తించడం, బూటకపు జీవితం, గర్విష్ఠులు.
ఆశయం: ఆస్కార్ అవార్డు కొట్టేయాలని!
ఆశ: నా అభిమానులకు చివరిదాకా వినోదం అందజేయటం.
అభిమానులకు నా సందేశం: నవ్వుతూ బతకండి!
చిరునామా: గోవింద, ఫస్ట్ ఫ్లోర్, 'జలదర్శన', ఏ-వింగ్, మాయాపార్క్, జుహూ, ముంబయి-400049.

ఎం.ఎ.